# ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 01 జూన్ 2024 , పేజీలు 08


కౌంటింగ్ కేంద్రాలను

## పరిశీలించిన జిల్లా కలెక్టర్లు,ఎస్పీ

**ఆదిలాబాదు,31మే,సూర్య మేజర్ న్యూస్ :**

జూన్ 4 న నిర్వహించనున్న లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శుక్రవారం అదిలాబాద్ జిల్లాలో మూడు కేంద్రాలైన టీటీడీసి,సోషల్ వెల్ఫేర్ స్కూల్,సంజయ్ గాంధీ పాల్ టెక్నికల్ కాలేజ్‌లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి రాజర్షి షా,ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే,ఎస్పీ గౌస్ ఆలంతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా





జూన్ 4 న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఇసిఐ నియమ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ ఏర్పాట్లు చేయాలని పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నకు సంబంధించి జూన్ 4 వ తేదీన అదిలాబాద్ జిల్లాలోని కౌంటింగ్ కేంద్రాలలో కొనసాగే కౌంటింగ్ ప్రక్రియలో ఎక్కడ కూడా పొరపాట్ల కు తావివ్వకుండా, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. కౌంటింగ్ లో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలని, కౌంటింగ్ కేంద్రాల వద్ద సంబంధిత ఏఆర్వోలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో గట్టి బందోబస్తుతో పాటు బారికెడ్స్,ఎన్నికల కౌంటింగ్‌కు వచ్చే అధికారులు,సిబ్బందికి మౌళిక వసతులు కల్పించాలని,త్రాగునీరు ఏర్పాటు,టాయిలెట్స్,వైద్య సిబ్బంది మెడికల్ కిట్‌తో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని,ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్దకు ఇతరులను అనుమతించరాదని స్పష్టం చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద రౌండ్ ది క్లాక్, మూడంచెల పటిష్ట భద్రత, సిసి కెమెరాల పర్యవేక్షణ పై ఆరా తీశారు. అనంతరం సీ ఆర్ పి ఎఫ్ భద్రత సిబ్బంది వద్ద ఉన్న విజిట్ బుక్‌లో సంతకం చేశారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్లు శ్యామలా దేవి, దీపక్ తివారీ, వేణు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట, పత్తి విత్తనాల పంపిణీ

## ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్





**మంచిర్యాల ప్రతినిధి,మే 31, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో పంట సాగుకు ఉపయోగించే పచ్చిరొట్ట, పత్తి విత్తనాల పంపిణీ ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం పడ్తనపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంను ఆకస్మిక తనిఖీ చేసి పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా 60 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాలో పంట సాగుకు అవసరమైన మేర పచ్చిరొట్ట లభ్యత ఉందని, ఆన్లైన్లో టి-సీడ్ పోర్టల్ ద్వారా పంపిణీ జరుగుతున్న విధానం,స్టాక్ వివరాలను పరిశీలించారు. పంట సాగులో పచ్చిరొట్ట వలన కలిగే ప్రయోజనాన్ని రైతులకు వివరించాలని, సేంద్రియ పద్ధతిలో సాగు జరిగేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం స్థానిక మల్లిఖార్జున ఫెర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పత్తి విత్తనాల లభ్యత, ఎరువుల స్టాక్ వివరాలను పరిశీలించారు. జిల్లాలో నకిలీ, నిషేధిత పత్తి విత్తనాలు, ఎరువుల విక్రయం,వినియోగం జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని,నిషేధిత విత్తనాలు,ఎరువుల విక్రయాలు జరిపే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సాంకేతిక అధికారి సంకె శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి డి.కృష్ణ,ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యనిర్వహణ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తాలేని స్పెషల్ ఆఫీసర్లు

- ఖాళీగా గ్రామ పంచాయతీల ఖాతాలు - పంచాయతీ నిర్వహణకు ఇబ్బందులు

- కార్యదర్శులపై పని భారం - సిబ్బందికి జీతాలు పెండింగ్




3 లో

## కౌంటింగ్ ప్రక్రియకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



2 లో

# కౌంటింగ్ ప్రక్రియకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 31 మే సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలు-2024 లో భాగంగా మే 13న జరిగిన పోలింగ్ కు సంబంధించి జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆదిలాబాద్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి రాజర్షి షా, ఎస్. పి. గౌస్ ఆలం, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, కుమ్రంభీం





ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో భాగంగా 001-ఆదిలాబాద్ (ఎస్. టి.) పార్లమెంట్ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ (ఎస్. టి.) అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతో పాటు మీడియా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ కొరకు 16 టేబుళ్ళు, సిర్పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ కొరకు 14 టేబుళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందని, 23 రౌండ్ల ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు రిజర్వ్, సీలింగ్ సిబ్బంది కలుపుకొని సుమారు 300 మంది కౌంటింగ్ సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్రమంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

## కుట్టు శిక్షణ కేంద్రాన్ని

# పరిశీలించిన కలెక్టర్

**జైనూర్ మే 31 సూర్య మేజర్ న్యూస్**

పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల యూనిఫామ్ దుస్తులను సకాలంలో కుట్టి పాఠశాలలకు అందించాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆయనతో పాటు స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయాన్ని సందర్శించారు. ఐకెపి కార్యాలయంలో జైనూర్ మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా శక్తి కుట్టు మిషన్ కేంద్రం ఏర్పాటు చేయగా, కేంద్రాన్ని వారు సందర్శించి పరిశీలించారు. మహిళలు యూనిఫామ్ దుస్తులను కుట్టుతున్న విధానాన్ని పరిశీలించి రోజుకు ఎన్ని యూనిఫామ్ దుస్తులు కుడుతున్నారని ఏపీఎం సుజాత సమాఖ్య నాయకురాళ్లతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.పాఠశాలకు చెందిన యూనిఫామ్ దుస్తులు సకాలంలో కుట్టి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాలలోమహిళా సమైక్య సంఘాలకు కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని కలెక్టర్ అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళా సమైక్య సంఘాల మహిళలు పనులు చూసుకోవాల్సి వస్తుందని, ఆ పనుల పర్యవేక్షణ చేసి, పూర్తి జరిగేలా సమాఖ్య సంఘాల సభ్యులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు చూడాలని కలెక్టర్ కోరారు. తదితర విషయాలపై మండల సమైక్య



నాయకురాళ్లతో, అధికారులతో కలెక్టర్ మాట్లాడారు.కలెక్టర్ మొదటిసారిగా ఐకెపి కార్యాలయానికి రావడంతో ఐకెపి మహిళా మండల సమైక్య అధ్యక్షురాలు, కార్యదర్శి పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఐకెపి మండల సమైక్య సభ్యులు ఆర్థికంగా ఎదిగే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, డి ఆర్ డి ఓ సురేందర్, ఐకెపి ఏపీడి.రామకృష్ణ, జైనూర్ ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్, తహసీల్దార్ తిరుపతి, జైనూర్ ఎంపీఓ ప్రభుదేయ, డీపీఎం సారయ్య, ఐకెపి ఏపీఎం సుజాత, జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ రెడ్డి, మండల సమైక్య అధ్యక్షురాలు కొడప మోతూ బాయి, కార్యదర్శి సుశీల, కోశాధికారి కుమ్ర సుమిత్రభాయి, ఐకెపి ఉద్యోగులు, సమైక్య గ్రామైక్య సంఘ డా రామకృష్ణ, జైనూర్ ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్, తహసీల్దార్ తిరుపతి, జైనూర్ ఎంపీఓ ప్రభుదేయ, డీపీఎం సారయ్య, ఐకెపి ఏపీఎం సుజాత, జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ రెడ్డి, మండల సమైక్య అధ్యక్షురాలు కొడప మోతూ బాయి, కార్యదర్శి సుశీల,కోశాధికారి కుమ్ర సుమిత్రభాయి, ఐకెపి ఉద్యోగులు,సమైక్య గ్రామైక్య సంఘసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్న పత్రాలు మార్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నేరడిగొండ, మే 31, సూర్య మేజర్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ పరీక్ష విభాగంలో విద్యార్థులను పాస్ చేసేందుకు అడ్డదారి తొక్కుతున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీవీపీ కొట్టూరి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు శుక్రవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూఒక్కో పేపర్కు 5 వేలు తీసుకొని ఆన్సర్ బుక్లెట్ బయటకు పంపి గుట్టు చప్పుడు కాకుండా జవాబులు రాసి తిరిగి జవాబు పత్రాల బండిల్స్లో అనుమానం రాకుండా చేస్తున్నారని అన్నారు.గత పది ఏళ్ల క్రితం ఇలాంటి సంఘటన జరిగి దీంతో పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దీనికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని,పరీక్ష కేంద్రాల వద్ద సీసీ, కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.




## కల్తీ విత్తనాలు అమ్ముతే కఠిన చర్యలు

**నేరడి గొండ, మే 31, సూర్య మేజర్ న్యూస్ .**

కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ అన్నారు మండలంలోని మండలంలోని ఫర్టిలైజర్ షాపులైన అఖిల ట్రేడర్స్ గురునానక్ శ్రీజ ఫర్టిలైజర్ వాంకిడిలో



నందిని నందిని ఫర్టిలైజర్ బంధం రేగడి లలో షాపులను తనిఖీ చేశారు ఈ తనిఖీలు తహసిల్దార్ సంతోష్ రెడ్డి పోలీసు అధికారులు ఉన్నారు.

### ఇంటి పన్ను చెల్లించి

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి




**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఇంటి పన్ను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ ఇంటి వద్దకు వస్తున్న మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందికి మీ యొక్క ఇంటి పన్ను బకాయిలను చెల్లించి, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వైస్ చైర్మన్ కావలి సంతోష్ , మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### త్రాగు నీటి సమస్యలను

## పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణం ఇంద్రనగర్ గంగపుత్ర కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్ పరిమి లత సురేష్ మున్సిపల్ చైర్మన్ సత్యంను కోరడంతో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం శుక్రవారం నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు. త్రాగు నీటి సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అని కౌన్సిలర్ తెలియజేయడం తో మున్సిపాలిటీ కార్యాలయం నుండి నూతన బోరు మోటార్ను ఏర్పాటు చేయించి,నీటిని అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మున్సిపాలిటీ వాటర్ సప్లై సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్





**మంచిర్యాల,మే 31, సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి అందించడంతో పాటు అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించి, ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిగా పని చేసిన కౌశిక్ వెంకట రమణ పదవీ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి, అర్హత గల వారికి అందించడంలో అహర్నిశలు శ్రమిస్తారని అన్నారు. 1987లో ఉద్యోగంలో చేరిన కౌశిక్ వెంకట రమణ 37 సంవత్సరాల సుధీర్ఘ కాలం పాటు సేవలు అందించి జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిగా పదవీ విరమణ పొందారని, అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవ కార్యక్రమం

**బెల్లంపల్లి, మే 31, సూర్య మేజర్ న్యూస్:** ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఎస్.అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాళ్ల గురిజాలలో డాక్టర్ కిరణ్ ఇంచార్జ్ డిప్యూటీ బెల్లంపల్లి డాక్టర్ శివ ప్రతాప్ ఇంచార్జ్ ప్రోగ్రాం అధికారి నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ మరియు డాక్టర్ ఇమాంజలి మెడికల్ ఆఫీసర్ ప్రశాంతి డిపిఓ లింగారెడ్డి నోడల్ ఆఫీసర్ శివకుమార్ ఎన్యూఎస్ సమ్మయ్య హెచ్ ఇ ఓ,బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ పొగాకు నిరోధ దినోత్సవం సందర్భంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది నా జీవితంలో పొగాకు ఉత్పత్తులను ఎప్పుడూ ఉపయోగించమని తిననని ప్రతిజ్ఞ చేస్తున్నాను నా కుటుంబ సభ్యులు స్నేహితులు మరియు పరిచయస్తులతో పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకుండా ప్రేరేపిస్తాను పొగాకు ఉత్పత్తులు వాడకుండా పర్యావరణ రక్షణకు నేను సహకరిస్తాను అని ప్రతిజ్ఞ చేయడం జరిగినది. 663 ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ద్వారా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నది పొగాకు ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగించడం వలన ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు మరియు ఇతర అనారోగ్యాలు కలుగుతాయని, పొగాకు వలన సిగిరెట్ వలన చుట్టుపక్కల వారికి కూడా ఆరోగ్యం క్షేనిస్తుంది, పొగాకు మీ ఆరోగ్యమే కాదు మీ జీవితాన్ని కూడా కాల్చేస్తుంది పొగాకు దూరంగా ఉండండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అన్నారు.సిగిరెట్‌లో సుమారు 4500 రసాయనాలు ఉంటాయి ఇందులో 69 రసాయనాలు క్యాన్సర్‌ను కలిగించేవే కావున ప్రజలందరూ అవగాహన చేసుకోవాలని దూరంగా ఉండాలని కోరడమైనది. ఈ సంవత్సరము మన పిల్లలను పొగాకు ఉత్పత్తుల నుండి దూరంగా ఉంచుదాము అదేవిధంగా పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన గుట్కాలు,సిగరెట్లు,తంబాకు లాంటి వాటికి దూరంగా ఉండాలని,ఇది అవగాహనతోటే సాధ్యం అవుతుందని, మన వంతు పాత్రగా ప్రజలలో అవగాహన కలిగించాలని కోరారు.



## ఆశాలకు నష్టం కలిగించే, ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్

**అదిలాబాద్ రూరల్,31మే,సూర్య మేజర్ న్యూస్** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ అదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆశాల సమస్యలను పరిష్కారం చేయాలని జిల్లా ఏ.ఓ.రవీందర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ లితెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు పొందారు.రిజిస్టర్ రాయడం సర్వేలు చేయడం,ఆన్లైన్ పని చేయడం,బిపి,షుగర్,థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు.ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందిస్తున్నారు.తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు.వీటితోపాటుగర్భిణి,బాలింతలు,చిన్నపిల్లలు, ఇతరప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు.కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. (డబ్ల్యూ.ఎచ్.ఓ.) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డులను కూడా ప్రకటించింది. అన్ని పనులను నిర్వహిస్తూ ఇంత సీనియారిటీ ఉన్న ఆశ వర్కర్లకు కొత్తగా ఎగ్జామ్స్ నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్ళీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదు. వెంటనే పరీక్షల నిర్వహణ ఆలోచనను వెంటనే విరామించుకోవాలి.ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం చెయ్యాలి.కనీస ఫిక్స్ వేతనం 26,000 రూ చెల్లించాలి.పిఎఫ్,ఈఎస్ఐ ,పెన్షన్ ,ఇన్సూరెన్స్ 50లక్షల సౌకర్యం కల్పించాలి.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలి.ప్రతినెలా 2వ తేదీన వేతనాలు చెల్లించాలి.సమస్యలు పరిష్కరించని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.సుజాత,ఆశా నాయకులు అర్చన,పుష్ప,సురేఖ,లక్ష్మి,స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# పత్తాలేని స్పెషల్ ఆఫీసర్లు

- ఖాళీగా గ్రామ పంచాయతీల ఖాతాలు
- పంచాయతీ నిర్వహణకు ఇబ్బందులు
- కార్యదర్శులపై పని భారం
- సిబ్బందికి జీతాలు పెండింగ్



**బోథ్,మే31,సూర్య మేజర్ న్యూస్:** ఈ ఏడాది జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీకాలం ముగిసింది.ఫిబ్రవరిలో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. వివిధ శాఖలకు చెందిన వారిని స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. వారిలో కొందరికి గ్రామ పాలనపై ఎలాంటి ఆవగాహన లేక పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.వారికి గ్రామ పాలన,నిధుల విషయంలో స్పష్టత లేకపోవడంతో పాలన పడకేసింది.దీంతో గ్రామపంచాయతీల ఖాతాలు ఖాళీ అయ్యాయి.కనీసం కరెంట్ బిల్లులు.బోరు మరమ్మతులు,ట్రాక్టర్లకు డీజిల్ కొనలేని పరిస్థితి ఏర్పడిందని కార్యదర్శులు వాపోతున్నారు.అదిలాబాద్ జిల్లాలో 474 గ్రామపంచాయతీలున్నాయి.సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి గ్రామ పాలన వెళ్లింది. వారికి నిధులు,విధులపై స్పష్టత లేక రావడం, పోవడం తప్పా ప్రత్యేకాధి కారులు చేసిందేమీ లేక కార్యదర్శులకే పని భారమవుతోందని పలువురు అంటున్నారు. ఆర్థిక పరమైన సమస్య వచ్చినప్పుడు స్పెషల్ ఆఫీసర్లు చేతులెత్తేయడంతో అప్పులు చేసి మరీ కనీస అవసరాలు తీర్చేందుకు నానా తంటాలు పడుతున్నామని కార్యదర్శులు అంటున్నారు.గ్రామ సిబ్బందికి నెలల కొద్దీ జీతాలు రాకపోవడంతో సొంతంగా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చినప్పుడు తీసుకునే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోందని,ప్రభుత్వం సమయానికి నిధులు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

### సమయానికి నిధులు రాక...

15 వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ ఇచ్చే నిధులు, పన్నుల వసూళ్లు పంచాయతీలకు ముఖ్యమైన ఆర్థిక వనరులు. చాలా కాలంగా ఎస్ఎఫ్సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) నిధులు రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం నేరుగా జనాభాకు అనుగుణంగా పంచాయతీకి ఇచ్చే నిధులు,ప్రత్యేకపాలన ప్రారంభమైనప్పటి నుంచి రావడం లేదు. పన్ను వసూళ్లు అవుతున్నా ఖర్చులు పెరగడంతో మెయింటె నెన్స్ తప్పా మిగులు ఏమీ ఉండడం లేదు.ఇక మాకేంసంబంధం లేదన్నట్లుగా స్పెషల్ ఆఫీసర్లు కనీసం పంచాయతీల వైపు కన్నెత్తి చూడక పోవడంతో కార్యదర్శులపై ఆర్థిక పరమైన పని భారం పడుతోంది. ప్రభుత్వం స్పందించి నిధులు మంజురు చేస్తే ఉత్సాహంగా పని చేసుకుంటామని పలువురు కార్యదర్శులు అంటున్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**కాసిపేట,మే 31,సూర్య మేజర్ న్యూస్** కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి,స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు రమణా రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## పూలే అడుగు జాడల్లో నడవాలి



**వాంకిడి, మే 31,సూర్య మేజర్ న్యూస్,**

ప్రతీ ఒక్కరు మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని బోర్దా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పార్టీ నాయకులు, మాలి సంఘం పెద్దలతో కలిసి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందని గుర్తించి పేదల సంఖ్యలో పాఠశాలలను ప్రారంభించిన గొప్ప సంఘ సంస్కర్తలు పూలే దంపతులని కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ శ్యామ్నాయక్, మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుర్నులే నారాయణ, జిల్లా అధ్యక్షుడు శంకర్, మండల అధ్యక్షుడు వడై బాబురావు, బీసీ సంఘం నాయకుడు జక్కన్న, మండల యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నాయకులు మెంగాజీ, రేణుక ఆనందావు, తిరుపతి, సంతోష్, నారాయణ, పత్రు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ



**బెల్లంపల్లి, మే 31, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జన్మదినం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్స్ కి పండ్లు మరియు బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు భీమాగౌడ్, పట్టణ అధ్యక్షులు నూనేటి సత్యనారాయణ, సంతోష్ ,బండి రాజు, వెంకటేష్ ,నూనె అవినాష్ ,శివ, కొలిపాక రణదీప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన డీలర్లకు సూచనలు

**కాసిపేట,మే 31, సూర్య మేజర్ న్యూస్**

విత్తన డీలర్లకు పలు సూచనలు చేసిన కాసిపేట మండల వ్యవసాయ అధికారి డి వందన. శుక్రవారం కన్నాల రైతు వేదికలో నిర్వహించిన విత్తన డీలర్ల సమావేశంలో వందన మాట్లాడుతూ విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని,ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాలనే మాత్రమే అమ్మాలని, స్టాక్ రిజిస్టర్, బిల్స్ రాయాలని, ధరల పట్టిక ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో విత్తన డీలర్లు పాల్గొన్నారు.



### బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# వేసవి శిక్షణ శిబిరం

### - స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ&డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ

**ఆసిఫాబాద్ టౌన్,31 మే, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల మే 1 నుండి 31 వరకు బాక్సింగ్ వేసవి శిక్షణ శిబిరం ముగిసింది అని కుమ్రంభీమ్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేముర్ల.మధు తెలిపారు.బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేమూర్ల.మధు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పాఠశాలలో చదువుతున్నా విద్యార్థులకు బాక్సింగ్‌లో




రాణించి, భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడాలని ఈ వేసవి శిబిరం ఏర్పాటు చేసి 50 మంది విద్యార్థులకు ఫ్రీగా బాక్సింగ్ మెలుకువలు నేర్పించడం జరిగిందని తెలిపారు.ఈ వేసవి శిబిరంలో ఉన్న విద్యార్థులకు బాక్సింగ్‌ను నేర్పించే శిక్షకునిగా సాయి,వంశీ,నివాస్,వినయ్,శివ ఇతర సీనియర్ బాక్సర్లు పాల్గొన్నారు. విద్యార్థులకు బాక్సింగ్ సమయంలో కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ ఛైర్మన్ శివ నాయర్ (మాజీ సైనికులు) బాక్సింగ్‌కి సంబంధించిన వస్తువులు,జ్యూస్ ఇంకా స్నాక్స్ అందచేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మదురై.శేఖర్ మాస్టర్, ట్రెసరర్ రమాకాంత్ యాదవ్ (మాజీ సైనికులు),స్థానిక కౌన్సిలర్ లలిత్, ఎండి. జబీఉద్దీన్‌లు పాల్గొన్నారు.

### ద్యోగికి పదవి విరమణ అనివార్యం,శేష జీవితాన్ని

## కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

### - జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 31 మే సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఫారిద్ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా పోలీస్ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకరరావు (అడ్మిన్) హెచ్ సి షేక్ ఫారిదా శాలువాతో సత్కరించి మెమెంటోను అందచేశారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని అన్నారు. పోలీసు శాఖలో షేక్ ఫారీద్ కానిస్టేబుల్ 1992లో భర్తీ అయి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది, 32 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని పదవి విరమణ చేశారు. పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ఎలాంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రజా రక్షణ కోసం తమ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయక పోలీసులు పనిచేస్తారని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని షేక్ ఫారిద్ పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని అడిషనల్ ఎస్పి పేర్కొన్నారు.పదవి విరమణ అనంతరం కూడా రిటైర్డ్ పోలీసు ఉద్యోగులకు ఏలాంటి అవసరం వచ్చినా,పోలీసు శాఖ సహాయ సహకారాలు ఉంటాయని, పదవి విరమణ పొందుతున్న సిబ్బందికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని డిపిఓ అధికారులను ఆదేశించారు. అలాగే పోలీస్ శాఖలో పని చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎ ఆర్ హెడ్ క్వార్టర్స్ ఆర్ ఐ అడ్మిన్ పెద్దయ్య , జిల్లా పోలీస్ సంఘం సభ్యులు ఎం వి ఎస్ రెడ్డి , స్వామి , దేవాజి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్లను నాటడం నేర్పాలి, నరకడం కాదు



**మంచిర్యాల టౌన్, మే 31, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణంలో పాత రతన్ లాల్ హోటల్ ముందు ఎన్నో సంవత్సరాల కిందటి వేప చెట్టును నరికి వేసే ప్రయత్నం చేయగా నటేశ్వర్,రహీంలు ఘటన స్థలానికి వచ్చి చెట్టును నరకడం నిలిపివేయాలని కోరారు. ఇలా ఎవరైనా చెట్లు నరికేస్తే ఉపేక్షించేదిలేదని, ఇలా చెట్లు నరికి వేసుకుంటూ పోతే భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ అందకుండా పోతుంది, నీడ లేకుండా పోతుంది.భవిష్యత్ తరాలు బతకడం చాలా ఇబ్బంది అవుతుంది. ప్రతి ఒక్కరు మీరు అలాగే మీ పిల్లలతో చెట్లు నాటడం నేర్పించాలని కోరారు.

### డిగ్రీ అడ్మిషన్లలో భాగంగా అక్రమాలకు తెరతిస్తున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### - చిప్పకుర్తి శ్రీనివాస్ టివియువి రాష్ట్ర కార్యదర్శి



**మంచిర్యాల టౌన్,మే31,సూర్య మేజర్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు గాను దోస్తు ప్రకటన వెలువడిన నేపథ్యంలో జిల్లాలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ,స్వతహాగా తనంతట తాను చేరాల్సిన విద్యార్థిని యాజమాన్యాలు మాయ మాటలతో తమ తమ కళాశాలల్లో చేర్పించుకుంటున్నారని టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ అన్నారు.ఇది ఉన్నత విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధం అని, ఇదిలా ఉంటే కొన్ని కళాశాలలు అడ్మిషన్ల కోసం దిగజారి మిగతా కళాశాలలు మంచివి కావని అందులో సిబ్బంది లేరని చెప్తూ విద్యార్థులను మచ్చిక చేసుకొనే క్రమంలో వారికి డబ్బులు,మద్యం తో పార్టీ లు ఏర్పాటు చేసి వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.అంతేకాకుండా తీవ్ర ఎండల్లో యాజమాన్యాలు తమ సిబ్బందిని అడ్మిషన్ల కోసం తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని,ఎండల ధాటికి సిబ్బందికి ఏమన్నా జరిగితే యూనివర్సిటీ బాధ్యత వహిస్తుందా,లేక యాజమాన్యాలు బాధ్యత వహిస్తాయి అని ప్రశ్నించారు.ఇప్పటికైనా యాజమాన్యాలు తమ పద్ధతి మార్చుకొని విద్యార్థి స్వేచ్ఛగా నచ్చిన కళాశాలలో చదువుకొనే వాతావరణం కల్పించాలని లేని యెడల సదరు కళాశాలల పై యూనివర్సిటీ అధికారులకు, ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## 'బడి బాట' సమావేశం

**వాంకిడి, మే 31,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం బడిబాట కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో వివి వరలక్ష్మి మాట్లాడుతూ– అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న సౌకర్యాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను వేగవంతం చేయాలని, పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రోహిత్, ఎంపివో ఖాజా జిజాఉద్దీన్, ఎంఈవో మనుకుమార్, ఏపియం మహేష్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**





**మంచిర్యాల ప్రతినిధి,మే 31, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలలో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గానికి మే 13న జరిగిన పోలింగ్కు సంబంధించి జూన్ 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో పాత్రికేయులతో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికలలో భాగంగా కౌంటింగ్ ప్రక్రియలో జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు శాఖ సమన్వయంతో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు అధికారిక అనుమతి పత్రాలు జారీ చేయడం జరిగిందని, అనుమతి కలిగిన వారిని మాత్రమే లోనికి పంపించడం జరుగుతుందని తెలిపారు. మీడియా ప్రతినిధుల కొరకు మీడియా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 8 గం.లకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుండి రౌండ్ల వారిగా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫలితాలు మీడియా సెంటర్ ద్వారా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేలా మీడియా ప్రతినిధులు సహకరించాలని తెలిపారు. అనంతరం జిల్లాలో నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరుగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువులు వినియోగించి నష్టపోకుండా మీడియా తరుపున విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలని, రైతు సంక్షేమంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి జె.శారద, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల కుట్టు మిషన్ కేంద్రాలను తనిఖీ చేసిన

## డిఆర్డిఏ పెన్షన్ డిపిఎం బోథ్ మండల స్పెషల్ ఆఫీసర్ శేషరావ్

**బోథ్ టౌన్, మే 31, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు స్వయం ఉపాధి ఆర్థిక బలోపేతం కావాలన్నా లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు చదువునే విద్యార్థిని విద్యార్థుల ఏకరూప దుస్తులను బట్టల కుట్ట దానికి స్వయం సహాయక సంఘాలు ఉన్న మహిళలకు బట్టలు పంపిణీ చేసి, వారు కుడుతున్న బట్టల పనితీరును శుక్రవారం బోత్ మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఏ పెన్షన్ డిపిఎం శేష రావు మండలంలోని 9 క్లస్టర్ పరిధిలో ఏర్పాటు చేసిన బట్టల కుట్టు మిషన్ కేంద్రాలను మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రేమల ఏపీఎం మాధవ్ తో కలిసి మండలంలో బట్టలు



కుడుతున్న విధానం బట్టలు కుడుతున్న మహిళా సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీసీలు వివో ఏలు ప్రతిరోజు కుట్టు శిక్షణ కేంద్రాలను సందర్శించి వారికి గైడ్స్ చేయాలని ప్రతిరోజు లక్ష్యం మేరకు బట్టలు కుట్టాలని ఆదేశించారు. ప్రతి సిసి తన క్లస్టర్లు ఇచ్చిన లక్ష్యాన్ని ఈనెల 6 తేదీ లోపు బట్టలు కుట్టే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. లేనిచో శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఏపిఎం సీసీలు వివోఏలు పనితీరు మార్చుకోవాలని లేనిచో పిడి డిఆర్డిఏ ఆదేశాను ప్రకారం శాఖ పరమైన తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సీసీ వారిగా వారి యొక్క లక్ష్యం మేరకు బట్టలు కుట్టి పాఠశాలకు అందించే వరకు పూర్తి బాధ్యత సిసి తీసుకోవాలని సీసీలను కోరారు. క్షేత్రస్థాయిలో తిరిగి లక్ష్యం మేరకు పనిచేయాలని అన్నారు. తిరిగి సోమవారం రోజు బోత్ మండలంలోని 9 క్లస్టర్లలో తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. సోమవారం వరకు మండలానికి సంబంధించిన 50 శాతం లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. వారి వెంట బోథ్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల ఏపీఎం మాధవ్ కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ జ్యోతి వర్మ సీసీలు వివోఏలు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుల అరెస్టు

**- దొంగలించిన నగదు బంగారం స్వాధీనం**

**శ్రీరాంపూర్, మే 31, సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవలే నస్పూర్లో నాగార్జున కాలనీలోని కేడి 3016 గుమ్మడి సత్తయ్య ఇంటిలో సంచలనం కల్గించిన దొంగ తనం కేసు ని పోలీసులు చకాచక్యముగా మూడు రోజుల్లోనే ఛేదించినారు.కేసు వివరాలలో భాగంగా హైదరాబాద్ లో చదువుకునే యువతి సమ్మర్ హాలిడేస్లో భాగంగా నస్పూర్, నాగార్జున కాలనీలోని వాళ్ళ తాత వాళ్ళ ఇంటికి రావడం జరిగింది. యువతికి గత సంవత్సరం క్రితం ఆన్లైన్ ద్వారా పరిచయం ఐన హైదరాబాద్కి చెందిన యువకుడితో స్నేహం ప్రేమగా మారి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. తాత ఇంట్లో బంగారం,నగదుని చూసి యువతి,యువకుడికి చెప్పగా ముందే పథకం ప్రకారం యువకుడి హైదరాబాద్ నుండి వచ్చాడు.తాత సింగరేణి ఉద్యోగానికి,అమ్మమ్మ సాయంత్రం వాకింగ్ కి వెళ్లగా ఇంట్లో యువతి ఒక్కతే ఉండి యువకుడికి ఫోన్ చేసి చెప్పగా యువకుడు ఇంటి వెనకాల గోడ దూకి రాగా ఇద్దరు కలిసి ఇంట్లో బీరువా పగులగొట్టి 4.5 లక్షల నగదు, సుమారు 15 తులాల బంగారం,30తులాల వెండి దొంగలించాడు.అ యువకుడు దొంగిలించిన సొత్తుతో గోడ దూకి వెళ్లిపోగా,యువతి ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లి, అమ్మమ్మ వాకింగ్ నుండి వచ్చాక అమ్మమ్మతో కలిసి ఇంట్లోకి వచ్చాక ఏమి తెలియనట్లుగా ఉండగా అమ్మమ్మ బెడ్ రూమ్లోకి వెళ్లగా బీరువా పగులగొట్టి అందులో నగదు,బంగారు,వెండి ఆభరణాలు కనపడపోయేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని చుట్టుపక్కలవాళ్ళకి సమాచారం అందించి పోలీసులకి పిర్యాదు చేసారు.సి.ఐ అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఫింగర్ ప్రింట్,జాగిలాలు,సీసీ కెమెరాలు, మొబైల్ ఫోన్ డేటా విశ్లేషణ ఇంకా అన్ని కోణంలో దర్యాప్తు చేసి సాంకేతిక ఆదారాల్తో దొంగతనం చేసిన నిందితులని పట్టుకోవడం జరిగింది.వారి నుండి 4.25 లక్షల నగదు,15 తులాల బంగారం,30 తులాల వెండి,ఒక పల్సర్ ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని యువతి, యువకుడిని రిమాండ్కి పంపడం జరిగింది. కేసుని త్వరగా చేదించిన సి.ఐ అశోక్, ఎస్.ఐలు రవికుమార్,జితేందర్,క్రైమ్ టీంఇజాజ్, నరేందర్, సిసి ఎస్ టీం సతీష్, శ్రీనివాస్లని సీపీ,డీసీపీ అభినందించారు.

# బడిబాట కార్యక్రమ సమావేశం

**కాసిపేట,మే 31, సూర్య మేజర్ న్యూస్**



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం కాసిపేట మండల ఎంపీడీఓ అధ్యక్షతన మండల స్థాయి బడిబాట కార్యక్రమ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేష్ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలనుబలోపేతంచేయటంలో భాగంగా అందరు భాగస్వామ్యం తో విజయవంతం చేయాలని,బడి వయసు కల్గిన విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించే విదంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రభుత్వ పాఠశాలకు అందించేఉచిత పాఠ్యపుస్తకాలు ,నోట్ బుక్స్,ఉచిత యూనిఫామ్స్,మధ్యాహ్న భోజనం ,డిజిటల్ ఎద్యుకేషన్లో భాగంగా ఐఎఫ్పి ప్యానెల్ ద్వారా విద్యా బోధన తదితర అంశాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియచేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో మంచి నాణ్యమైన విద్యా ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సత్యనారాయణ సింగ్, ఎంఎన్ఓ రాథోడ్ రమేష్, ఎంపీఓ నాగరాజు, ఏపిఎం వెంకటేశ్వర్లు, మండల సమైక్య అధ్యక్షురాలు, ఐసిడిఎస్ సూపర్ వైజర్, పంచాయతి సెక్రటరీలు, సిఆర్పీలు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్ ,మే 31, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆదిలాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన నిర్మల్, ముథోల్, ఖానాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలను అదిలాబాద్, నిర్మల్ జిల్లాల ఎస్పీలు గౌస్ అలాం,జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, కిషోర్ కుమార్ లతో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు కీలకమైన అంశమని పటిష్ట ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు. లెక్కింపు కేంద్రంలో స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ హాల్‌లలో టేబుల్స్, సీసీ కెమెరాలు, మీడియాసెంటర్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రౌండ్ల వారీగా ఫలితాలు,తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేసారు. రాజకీయ ప్రతినిధులు,కౌంటింగ్ అధికారులు,సిబ్బంది,మీడియా ప్రతినిధులకు త్రాగునీరు, భోజన సదుపాయం కల్పించాలని సూచించారు. అనధికార వ్యక్తులు ఎవరు లెక్కింపు కేంద్రాల్లోకి ప్రవేశించకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. రౌండ్ల వారిగా ఫలితాలు స్పష్టంగా తెలిపే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, ఉట్నూర్ ఆర్డీవోలు రత్నకళ్యాణి, జివాకర్ లు, రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రం తనిఖీ

**నిర్మల్ ,మే 31, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణం శాంతినగర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఏసీడీపీవో నాగలక్ష్మి, సూపర్వైజర్ సావిత్రి పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. కేంద్రంలో నిల్వ ఉన్న కోడిగుడ్లు, బాలామృతం, పాల ప్యాకెట్లు, బియ్యం తదితర స్టాక్ నిల్వలను పరిశీలించారు. చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు.

### రాష్ట్ర సమావేశానికి హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి

**నిర్మల్ ,మే 31, సూర్య మేజర్ న్యూస్**




తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్లో శుక్రవారం స వ ా వ ే శ ం నిర్వహించారు. ఈ సమావేశానికి నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంభు హాజరైనట్లు పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర కమిటీకి నిర్మల్ జిల్లాలో ఆదివాసీ గిరిజనులసమస్యలను వివరించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

### రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

**నిర్మల్ ,మే 31, సూర్య మేజర్ న్యూస్**

జూన్ 2, 3 తేదీలంలో సూర్యాపేటలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి పిలుపునిచ్చారు. నిర్మల్ నుంచి 15 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో మహిళలు పై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తామన్నారు.




### రాత పరీక్షను రద్దు చేయాలి



**నిర్మల్ ,మే 31, సూర్య మేజర్ న్యూస్**

ఆశ వర్కర్లకు ప్రభుత్వం నిర్వహిస్తానన్న రాత పరీక్షను రద్దు చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సుజాత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీఎంహెచ కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఎన్నికలకు ముందు ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న బిల్లులను అందజేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ. 18వేల వేతనం అందజేయాలన్నారు.

### డీఈవోకు వినతి పత్రం అందజేత

**నిర్మల్ ,మే 31, సూర్య మేజర్ న్యూస్**

భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. పాఠశాలల్లో గణితశాస్త్రం ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఆరు, ఏడో తరగతి గణిత సబ్జెక్టును ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బోధించడంతో ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతుందన్నారు.



### ప్రపంచ పొగాకు వ్యతిరేక అవగాహన సదస్సు

**మందమర్రి టౌన్, మే 31, సూర్య మేజర్ న్యూస్.**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం



మందమర్రి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, పట్టణంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో పొగాకు వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి రమేష్ పాల్గొని మాట్లాడుతూ పొగాకును వినియోగించి మీ విలువైన జీవితాలను దుర్భరం చేసుకోవద్దని, పొగాకు, గుట్కా వాడటం వలన నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కుటుంబంలో పిల్లలు, యువకులు, వృద్ధులు సిగరెట్, గుట్కా బారిన పడకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కే గంగాధర్, ఎంఎల్హెచ్పి లు డాక్టర్ భవాని, ప్రీతి, స్టాఫ్ నర్స్ రేవతి, ఫార్మసిస్ట్ ప్రవంతి, ఓపి ఏఎన్ఎం మంజుశ్రీ, డాటా ఆపరేటర్ ధనలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని

# పునీతులు కండి

## - అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్యులు

**మందమర్రి టౌన్, మే 31, సూర్య మేజర్ న్యూస్.**

అసమానతమైన శక్తికి ప్రసిద్ధి చెందిన హనుమంతుడి జన్మదినం పురస్కరించుకొని శనివారం పంచముఖి ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, దర్శించుకుని మొక్కుబడులు సమర్పించి స్వామివారి కృపకు పాత్రులై, వేడుకలను జయప్రదం చేయాలని పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్యులు కోరారు. హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రధాన అర్చకులు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి పంచామృతాల ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య ఆచార్యులు మాట్లాడుతూ హనుమంతుడు రుద్రుని అంశాన్ని, శివుని చిన్న రూపం వాయువుగా జన్మించిన వాడని వివరించారు. ప్రాణశక్తి అంజనాదేవి చాలా శక్తివంతురాలని, పరాక్రమవంతురాలని, పరమానందభరితం శ్రీరాముని భక్తురాలని తెలిపారు. హనుమాన్ జయంతి వేడుకల్లో భక్తులు, కుటుంబ సభ్యులతో హాజరై, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పట్టణ, మండలంలోని చుట్టుపక్క గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## అక్రమంగా పొగాకు ఉత్పత్తులను తయారుచేసి, విక్రయిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపాలి

**రామకృష్ణాపూర్, మే 31, సూర్య మేజర్ న్యూస్.**

ప్రాణాలు పీల్చేస్తున్న పొగాకు ఉత్పత్తులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది రాజలింగు మోతె




అన్నారు. శుక్రవారం పోగాకు వ్యతిరేక దినం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రజారోగ్యాన్ని పొగాకు గుల్ల చేస్తుందన్నారు. పొగాకు వినియోగం వల్ల తలెత్తే దుష్పరిణామాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించి, ప్రజలు దీని నుండి బయటపడేలా ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజలు పొగాకుకు దూరం కావాలంటే, జర్దా, ఖైని వంటి పొగాకు ఉత్పత్తులను ప్రభుత్వాలు నిషేధించాలన్నారు.అక్రమంగా వాటిని తయారు చేసి విక్రయిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపాలన్నారు. వారికి కఠిన శిక్షలు విధించేలా చట్టాలను పదును తేల్చాల్సిన అవసరం ఉందన్నారు.పిల్లలు, యువత పొగాకు వైపు ఆకర్షితులయ్యేలా చేసే ప్రకటనలను, దృశ్యాలను సమర్థవంతంగా కట్టడి చేయాలన్నారు.రవీందర్, కలవల సతీష్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో

## జర్నలిస్టులను గుర్తించాలి

### - టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య

**నిర్మల్ ,మే 31, సూర్య మేజర్ న్యూస్**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను జూన్ 2న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా ఎంతో కృషి చేసింది జర్నలిస్టులు మాత్రమేనని అన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, కవులు, కళాకారులు,విద్యార్థులు, రచయితలు ఇలా సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి ఆనాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం వెనుక జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన సంగతి ప్రస్తుత ప్రభుత్వాలు మర్చిపోవద్దని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏండ్లు అయినప్పటికి రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల బతుకులు మాత్రం ఏమీ మారలేదని ఆవేదన వ్యక్తంచేశారు.



## హిమాన్య కూచిపూడి నృత్యలయం 4వ వార్షికోత్సవ వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ముగింపు

**రామకృష్ణాపూర్, మే 31, సూర్య మేజర్ న్యూస్.**

భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు నృత్యాలని ఎఫ్ సి ఐ తెలంగాణ రాష్ట్ర మెంబెర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, తవక్కల్ స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, దుర్గం. పోషం



చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుర్గం.రాజేష్,యం.శేఖర్, సింగరేణి సీనియర్ సర్వే అఫీసర్, ఏరియా హాస్పిటల్ డా. పి.రాజకుమార్, కటకం నాగరజు లు అన్నారు. రామకృష్ణపూర్ లోని తవక్కల్ స్కూల్ ఆవరణలో నాట్య గురువు మోహిని చంద్రశేఖర్ హిమాన్య కూచిపూడి నాట్య నిలయం 4వ వార్షికోత్సవం ఏర్పాటు చేశారు. రుద్ర కళా క్షేత్రం, నృత్య మరియు కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సునార్కర.రాంబాబు అధ్యక్షత న వేసవి శిక్షణ శిబిరాం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా నటరాజ పూజ లో అతిథిలు



పాల్గొని ముగింపు కార్యక్రమంను ప్రారంభించారు.చిన్నారుల నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. చిన్నారులను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని, చిన్నప్పటి నుంచే నైతిక విలువలను అలవాటు చేయడంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమన్నారు. గత ముడేళ్లుగా వేసవి సెలవుల్లో పిల్లలకు కూచిపూడి నృత్యంలో శిక్షణనిస్తున్న లక్కోజు మోహిని చంద్రశేఖర్ లను వారు అభినందించారు. విద్యార్థులకు ప్రశంసపత్రాలను, బహుమతులును అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణపూర్ తవక్కల్ స్కూల్ ప్రిన్సిపల్ రామకృష్ణ, అసిస్టెంట్ మాస్టర్ దుర్గప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపూర్ మున్సిపాలిటి డంపింగ్ యార్డ్‌ను

## పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం

**ఖానాపూర్ రూరల్ మే 31 సూర్య మేజర్ న్యూస్**

నూతనంగా ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ మిషన్స్ ను పరిశీలించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ప్లాస్టిక్ వేస్టేజ్ మిషన్స్ ను ఏర్పాటు చేయించామని వాటి ద్వారా ప్లాస్టిక్ డబ్బాలు, ప్లాస్టిక్ కవర్లను, వేరు చేయవచ్చని అలాగే మున్సిపాలిటీ ఆటోలు ఇండ్ల నుండి సేకరిస్తున్న తడిచెత్త పొడి చెత్తలో కూరగాయల వ్యర్థాలను వేరుచేసి డంపింగ్ యార్డులో సేంద్రియ ఎరువులు తయారీ చేయిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### బెల్లంపల్లి ఆర్డీవో,కార్యాలయం ఎదుట

## ఆటో డ్రైవర్ల ఆందోళన

### - ఆటో పార్కింగ్ స్థలాన్ని అక్రమ దారుల నుండి కాపాడాలని వినతి



**బెల్లంపల్లి టౌన్ మే 31 సూర్య మేజర్ న్యూస్**

ఆటో పార్కింగ్ స్థలంలో అక్రమ నిర్మాణాలు అడ్డుకొని వెంటనే ఆ స్థలాన్ని తమకు తిరిగి ఇప్పించాలని ఆటో డ్రైవర్లు, ఓనర్లు డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం ఆర్డీవో హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ నాయకుడు కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 100మంది ఆటో నడుపుతూ జీవిస్తున్నట్లు తెలిపారు. అక్రమార్కులు ఆ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. తమ స్థలాన్ని శాశ్వతంగా తమకు అప్పజెప్పాలని, ఆటోలు పార్కింగ్ చేయడానికి బెల్లంపల్లిలో స్థలం లేకుండా అక్రమ దారులు తమ ఆటో స్థలాలను వదిలిపెట్టడం లేదని వాపోయారు, ప్రభుత్వ యంత్రాంగం ఆర్డిఓ తమకు న్యాయం చేయాలని అలాగే ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ యూనియన్ నాయకులు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

### బడిబాట కార్యక్రమంపై

## అవగాహన సదస్సు సమావేశం

**లోకేశ్వరం ,మే 31, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ అధికారి మరియు నాగమణి ఎమ్మార్వో మోతీరాం ఎంపీడీవో సోలామన్ రాజ్ ఎంఈఓ చంద్రకాంత్ ఆధ్వర్యంలో మండల లోని ఆయా గ్రామాల హెడ్మాస్టర్ లు జూన్ 3 నుండి 12 వరకు బడిబాట కార్యక్రమం ఉంటుంది అని తెలియజేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్న మా యొక్క లక్ష్యసాధనకు తల్లిదండ్రులు సహకరించాలని తెలియజేశారు జూన్ 3 నుండి 12 వరకు బడిబాట కార్యక్రమం ఉంటుందని ఆయా గ్రామాలలోని విద్యార్థులు 5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని చేర్పించాలని ఉపాధ్యాయులు వివరాలు నమోదు చేసుకోవడం జరుగుతుందని అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలలోని మరమ్మత్తులు జూన్ 12 వరకు పూర్తి కావాలని పాఠశాలలు పున: ప్రారంభమవుతున్నందున మనబడి కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలక్ష్మి ఐకెపి ఏపిఎం మల్లేష్ సిబ్బంది ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

సూర్య
శనివారం 01 జూన్ 2024

వర్షాకాలంలో ప్రజా రక్షణ

# దిశగా అప్రమత్తత చర్యలు

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల, మే 31, సూర్య మేజర్ న్యూస్ :**
రానున్న వర్షాకాలంలో జిల్లాలోని ప్రజా రక్షణ దిశగా ముందస్తుగా అప్రమత్తత చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఆవరణలో నస్పూర్ మండలానికి సంబంధించి ఏర్పాటు చేసిన రెవెన్యూ వర్షమాపక కేంద్రాన్ని ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం, నస్పూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా జూన్ 1వ తేదీ నుండి వర్షమాపకము నిరంతరాయంగా పని చేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వర్షాభావ లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టుకు బయలుదేరిన

# ఆంజనేయస్వామి దీక్ష దారులు



**భైంసా,మే 31,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణం కిసాన్ గల్లి ఆంజనేయ స్వామి మాలదారులు శుక్రవారం రోజున కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి,దీక్ష విరమణకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురుస్వామి చిన్నన్న ఆంజనేయ స్వామి భక్తులకు ఇరుముడిని కట్టి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏటా కూడా ఆంజనేయస్వామి దీక్షను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ స్వామి,తదితరులు ఉన్నారు.

తెలంగాణ అవతరణ వేడుకలలో

## స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులను ఆహ్వానించండి

-తెలంగాణ స్వచ్ఛంద సంస్థల రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం.ఆంజనేయులు

**లోకేశ్వరం,మే 31,సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఎన్నో ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొని తెలంగాణ రాష్ట్రం సాదించుటలో ఎంతో కృషిచేసిన స్వచ్ఛంద సేవసంస్థల ప్రతినిధులను తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలలో ప్రత్యేకంగా ఆహ్వానించి తగిన గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ స్వచ్ఛంద సంస్థల రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం.ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ

# దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల, మే 31, సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ కొరకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఆవరణలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యలయాల భవన సముదాయం ఆవరణలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు సంతోష్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్‌తో కలిసి వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి జూన్ 6వ తేదీ వరకు అమలులో ఉన్నందున భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుబీర్ బస్టాండులో

# మూత్రశాలల ప్రారంభం



**కుబీర్,మే 31,సూర్య మేజర్ న్యూస్**
కుబీర్ బస్టాండు ప్రయాణ ప్రాంగణంలో మలమూత్ర విసర్జన గదులు వాడుకలోకి తీసుకురావాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ డాక్టర్ సావ పండరి పలుమార్లు భైంసా ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రములు అందించగా స్పందించిన టువంటి అధికారులు శనివారం మలమూత్ర విసర్జన గదులను మరమ్మత్తులు చేసి,శుభ్రపరిచి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సావ పండరి మాట్లాడుతూ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మూత్రశాలలు ఉచితంగా ఏర్పాటు చేశారని వాటిని సద్వినియోగ చేసుకోవాలని ప్రయాణికులకు తెలిపారు. మహిళా ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మూత్రశాలలను వాడుకలోకి తీసుకువచ్చిన భైంసా డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి కి, టిఎస్ఆర్టిసి సిబ్బందికి,కుబీర్ పంచాయతీ సెక్రటరీ విజయకుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సర్దార్ భగవాన్ సింగ్, హిందు వాహిని యువకుడు రావుల ఆనంద్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**కాసిపేట,మే 31,సూర్య మేజర్ న్యూస్**
కాసిపేట మండలంలోని ధర్మారావు పేట గ్రామంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి,స్వీట్లు తినిపించుకున్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ,రాబోయే రోజుల్లో ఉన్నతస్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, మంజుల రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి

**నిర్మల్ ,మే 31, సూర్య మేజర్ న్యూస్**
ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తామని చెప్పిన రాత పరీక్షను రద్దు చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మల్లోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న బిల్లులను అందజేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.18వేల రూపాయల అందజేయాలన్నారు.

## వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

**మందమర్రి టౌన్, మే 31, సూర్య మేజర్ న్యూస్.**
వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం మందమర్రి పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని 1వ జోన్ కు చెందిన మర్రి విజయలక్ష్మి యాదవ్ అలియాస్ ప్రణవి(28) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కేకే ఓసి లో కాంట్రాక్ట్ పద్ధతిలో వాల్వో డ్రైవర్ గా పని చేస్తున్న భర్త మర్రి గౌతమ్ తో ఆగస్టు 2020 లో విజయలక్ష్మితో వివాహం కాగా, వివాహ సమయంలో కట్న కానుకలు ఇచ్చినప్పటికీ, గత కొద్ది రోజులుగా అదనపు కట్నం కోసం తరచూ వేధించగా, పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇటీవల వేధింపులు అధికం కావడంతో వేధింపులు భరించలేక గురువారం రాత్రి ఆమె బెడ్ రూమ్ లో చీరతో ఉరివేసుకొని తనువు చాలించిందని తెలిపారు. ఆమె తండ్రి ఆరకొల రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వరకట్న మరణం కేసు నమోదు చేశామని, మండల తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించామన్నారు. మృతురాలికి రూపెన్ చంద్ర రెండున్నర సంవత్సరాల ఒక్కడే కుమారుడు ఉన్నాడు. సంఘటన స్థలాన్ని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, కేసు దర్యాప్తు అధికారి, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ లు సందర్శించి, సాక్షుల వాంగ్మూలం నమోదు చేసుకున్నారని తెలిపారు.

నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

## ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్, మే 31, సూర్య మేజర్ న్యూస్:**
ఈ ఆర్థిక సంవత్సర నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి కృషి చేయాలని జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి శుక్రవారం రోజున జీఎం కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో అన్నారు. అలాగే ఉత్పత్తి, ఉత్పాదకత ఉద్యోగుల రక్షణ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏరియా అధికారులతో మాట్లాడారు. శ్రీరాంపూర్ ఏరియాలో గత సంవత్సరం జరిగిన ప్రమాదాలు వాటిని నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై అన్ని గనుల విభాగాల అధిపతులతో కూలంకషంగా చర్చించారు. అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని, ఉత్పత్తి ఉత్పాదకత పెంచే క్రమంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదని ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భముగా జూన్ రెండవ తేదీన నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి పాల్గొని విజయవంతం చేయాలని, ఆరోజు జూన్ 2న ఉదయం 8 గంటలకు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మొదలవుతాయని, అలాగే సాయంత్రం 6 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రగతి మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకలలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, పుర ప్రజలు, పుర ప్రముఖులు అందరూ విచ్చేసి వేడుకలను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం పురుషోత్తం రెడ్డి ,ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్,ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్ ఆర్ పి గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్ , శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ టి శ్రీనివాస్ , డీజీఎంలు చిరంజీవులు,అరవింద రావు,ఆనంద్ కుమార్ , ఇన్చార్జి డిజిఎం వర్క్ షాప్ మల్లయ్య , డి వై .సీఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు,క్వాలిటీ మేనేజర్ కె వెంకటేశ్వర్ రెడ్డి , ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్ , ఏరియా సర్వే అధికారి వెంకటేశం , పర్చేజ్ అధికారిచంద్రశేఖర్, ఇన్చార్జ్ ఏరియా రక్షణాధికారి అమర్నాథ్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి , ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్,అన్ని గనుల మేనేజర్లు, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొనడం జరిగింది.